


# మైఫెయిర్ లేడీ

## చిన్నమ్మాయి

అదొక ప్రభుత్వ సంస్థ. ఆ రోజే కొత్త ఆఫీసరు డ్యూటీలో జాయిన్ అవబోతున్నారు. స్టాఫ్ అందరికీ అదొకలాంటి భయంగాను... మరొక రకమైన ఆనందంగాను వుంది. పాత ఆఫీసరు రామానుజంగారు పేరుకు తగ్గట్టు చాదస్తుడు. రోజూ ఆఫీసుకొచ్చి మొదట దేవుడి ప్రార్థన చేసిగానీ ఫైలు ముట్టుకొనే వాడు కాదు. ఆయన రూమ్ దేవుడి ఫోటోలతో ఎల్లప్పుడూ ధూప దీపాలతో చిన్న సైజు 'గుడి'ని గుర్తుకు తెచ్చేది. ఆయన టైములో ఎవరికి సెలవు కావాలన్నా దేవుని పేరుతో సెలవు తీసుకోవటం అలవాటయ్యింది.

ఈ కొత్తగా వచ్చే ఆఫీసరు ఎలా వుంటారో... అన్న మీ మాంసలో అందరూ ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

జెల్‌వా హారన్‌తో అంబాసిడర్ జమ్...మని మెట్ల వద్ద ఆగేసరికి అందరూ ఒక్కసారి ఉలిక్కిపడి ఎవరి సీట్లలో వారు స్టడీగా నిలబడ్డారు.

మైసూర్ సిల్క్ శారీతో అందమైన పర్సనాలిటీ ఓన్... మేడమ్... లేడీ స్టాఫ్ ముఖాలు ఆనందంతో... జంట్స్ ముఖాలు ముభావంగా తెచ్చి పెట్టుకొన్న నవ్వుతో వెలిగాయి ఒక అర నిమిషం.

ఆడవాళ్ళ అధికారాన్ని కూడాసమానంగా ఆదరించి, గౌరవించగల సహృదయం ఈ మగవాళ్ళలో ఎప్పటి కయినా వస్తుందా...?

* * *

మేడమ్ పేరు సుజాత!

సుజాత ఆఫీసరుగా ఇక్కడ కొచ్చినప్పట్నించీ ఆఫీసులోను... ఆఫీసులో ఉద్యోగం చేసే వారందరిలోను చాలా మార్పు వచ్చింది. ఇంటి దగ్గర భార్యలకు భర్తల షూస్ పాలిష్ చేయటం, రెగ్యులర్‌గా డ్రస్‌లు ఐరన్ చేయటం లాంటి పనులు ఎక్కువయ్యాయి. లేడీ స్టాఫ్ కయితే ఇన్‌స్టాల్‌మెంట్‌లో శారీస్ కొనటం ఎక్కువ యింది.

క్లుప్తంగా చెప్పుకోవాలంటే కునికిపాట్లు పడే గుమస్తాలు, జిడ్డు ముఖాల సెక్షన్ హెడ్సు నీట్‌గా పంక్చువల్‌గా వస్తున్నారనుకోవచ్చు.

మారనిది, మారనవసరం లేనిది ఒక్క ఆనందమే. ఎప్పుడూ మడత నలగని డ్రస్... టూత్ పేస్ట్ ఎడ్వర్‌టయిజ్ మెంటుకు సరిపోయే తెల్లని పళ్ళు కనిపించేలా చిరునవ్వు... చక్కటి నునుపు మెరుపు కలబోసి నట్లుండే అందమైన ఫేస్‌కట్‌తో... ఎల్లప్పుడూ ఎవ్వర్‌గ్రీన్‌గా వుంటాడు. అలాంటి ఆనంద్‌ని ఒకరోజు.

* * *

"ఆనంద్‌బాబూ... మేడమ్ రమ్మంటున్నారు". అటెండర్ రాకతో సీరియస్‌గా వర్క్ చేసుకొంటున్న ఆనంద్ ఉలిక్కిపడ్డాడు.

"మీ పేరు ఆనంద్ కదా...! ప్లీజ్ టేక్ యువర్ సీట్" అతని కోసమే ఎదురు చూస్తున్న సుజాత చిరునవ్వుతో ఆహ్వానించింది.

"ఫరవాలేదు మేడమ్... ఎందుకో పిలిపించారు" నసుగుతూ నిలబడే వున్నాడు ఆనంద్.

"ఆ... ముందు మీరు కూర్చోండి. ఈ ఆఫీసులో కాస్త నిజాయితీగా, నీట్‌గా కనబడేది మీరేనను కొంటు న్నాను... సో... మీరు నా పి.ఎ.గా ఎందుకుండ కూడదు...? ప్లెజంట్‌గా అతని వైపు చూస్తూ మాట్లాడసాగింది. మేడమ్... నాకు షార్ట్‌హేండ్, టైపింగ్ కూడా రాదు" కంగారుగా అన్నాడు ఆనంద్.

"డజన్ట్ మాటర్, అయినా స్టెనో వేరే ఉన్నారుగా. మీరొక పని చేయండి, ఈ ప్రక్క గదిలోకి మీ సీట్ మార్చించుకోండి. టెలిఫోన్ మెయిన్, మీదగ్గరుంచి ఎక్స్‌టెన్షన్ ఇక్కడ పెట్టండి. ఏవయినా 'ఇంపార్టెంట్ కాల్స్ వస్తే నాకు కనెక్షన్ ఇవ్వండి. నాతో క్యాంపుకు రావ టం, నా పర్సనల్ వర్క్ చూడటం... మీటింగ్స్‌కి టైమ్ ఫిక్స్ చేయటం ఇది మీ పని. మీరింక వెళ్లవచ్చు" అనేసి ఎదురుగా నున్న ఫైలు తీసింది సుజాత.

సుజాత ఆఫీసరుగా ఇక్కడ కొచ్చినప్పట్నించీ ఆఫీసులోను... ఆఫీసులో వుద్యోగం చేసే వారందరిలోను చాలా మార్పు వచ్చింది. ఇంటి దగ్గర భార్యలకు భర్తల షూస్ పాలిష్‌చెయ్యడం, లాంటి పనులుఎక్కువయ్యాయి.

* * *

తెలివి చురుకుదనం వున్న ఆనంద్ కొత్త పోస్టులో త్వరగానే అడ్జస్ట్ అయ్యాడు. లంచ్ టైములో ఇంటర్‌కమ్ బజర్ శబ్దం వినగానే "యస్ మేడమ్" అంటూ సుజాత ఆర్డరుకై ఎదురు చూసేడు.

"సీ... మిస్టర్ ఆనంద్... కాఫీ తెప్పించండి... మీరొకసారి ఇలా వస్తారా...?

"ఒకె... మేడమ్"

అటెండర్‌తో కాఫీ తెమ్మని చెప్పి చిన్న నోట్‌బుక్ తీసుకుని మేడమ్ దగ్గరకెళ్లాడు.

ఆనంద్ లోపలి కడుగు పెట్టడం — టెలిఫోన్ ట్రింగ్... ట్రింగ్... మనటం ఒకేసారి జరిగాయి.

తీరిగ్గా కూర్చుని నెయిల్స్ షార్ప్ చేసుకుంటున్న సుజాత ఆనంద్‌ని కూర్చోమని చేత్తో సంజ్ఞ చేస్తూ రిసీవర్ తీసింది. "హలో... సుజాత హియర్" అవతల ఎవరో చాలా క్లోజ్ ఫ్రండ్ అనుకొంటాను వాళ్ళ కంఠస్వరం వినగానే సుజాత ముఖం మల్లెపువ్వులా వికసించింది.

"ఓ... వనజా... నీవా... ఎలా వున్నావు?" అంటూ మాట్లాడటం మొదలెట్టింది.

"పిల్లలు బాగున్నారా? 'మిహిరి' బిజినెస్ ఎలా వుంది?"

ఐసీ... ఒకె. ఆ... మావారు స్టేట్స్ నించి రాలేదు. రారుకూడాను... ఈ. మధ్యనే డా. హరికృష్ణ తిరిగొచ్చాడు. అతను చెప్పిన దానినిబట్టి ఇంకరారు అన్నది తెలిసింది. అక్కడొక డాక్టర్‌తో వుంటున్నారట. సరేలే నా జీవితం ఇంక ఇంతే!... వేరే ఏమైనా కబుర్లు చెప్పు!

ప్రత్యక్ష, పరోక్ష శ్రోతలిద్దరూ అదిరిపడ్డారు. అరే! మేడమ్ భర్త ఇక్కడలేరు అనే విషయం అందరికీ తెలుసుగానీ... ఇంకరారు అనే మాట వినటంతో ఆనంద్ గుండెల్లో బాకు దింపినట్లైంది. ఇంత అందాన్ని కాలదన్నుకొన్న ఆ 'మనిషి' ఈడియట్ అయివుండాలి. ఆనంద్‌కు సుజాతతో ఆవిడ జీవితం గురించి చర్చించాలని వుంది కానీ ఆఫీసరు— క్లర్కు మధ్య వుండే సున్నితమైన తెర ఏదో అడ్డుపడుతున్నది.

అటెండర్ రెండు కప్పులతో కాఫీ తెచ్చి టేబుల్‌పై పెట్టడంతో ఫోన్‌లో మాట్లాడం ఆపుచేసి రిసీవర్ పెట్టేసింది సుజాత.

ఆనంద్ వైపు చూస్తూ "ఏమిటి...ఆనంద్. మేడమ్

జీవితం 'ఇదా' అని ఆలోచిస్తున్నావ్ కదూ! కొందరి జీవితాలంతే జీవితంలో అన్నీ వుండి, ఏమిలేనట్టుగా బ్రతకాల్సి వచ్చింది" సుజాత కంటి కొసలవెంట రెండు కన్నీటి ముత్యాలు.


"లేదు మేడమ్... మీవారు తిరిగొస్తారు మీరలా బాధపడకండి" ఆవేదనగా అన్నాడు ఆనంద్.

"సరేలే... ఈరోజు నా మూడ్ అప్‌సెట్ అయింది సాయంత్రం అలా గుడికి వెళ్దాం వస్తారా? లేక మీకేమైనా వర్క్ వుందా?"

"విత్ ప్లెజర్ మేడమ్."

* * *

వేసవి కాలం కావటంతో సాయంత్రం ఆరుగంటలు



దాటినా ఇంకా ఎండ పోలేదు. కానీ కొండ మీద చల్లటి గాలులు ఆనంద్ సుజాతలను చుట్టుముట్టాయి.

ఎప్పుడు సిల్క్ శారీస్‌లో హుందాగా కనపడే సుజాత ఆ రోజు పల్చటి షిఫాన్ శారీలో స్పష్టంగా ఒంపుల చాలా అందంగా వుంది. పెద్ద బండరాయి మీద అలా వాలుగా కూర్చొని ఆనంద్ వైపు చూస్తోంది.

చూడకూడదను కొన్నా గాని చూడాలనిపించేటట్టున్న సుజాత రూపాన్ని తదేకంగా చూస్తున్న ఆనంద్‌ని చూస్తూ ఇదీ! నా జీవితం ఆనంద్... ఎడారిలాంటి నా జీవన పయనంలో నీ సహచర్యం కోరుకొంటున్నాను.

అలా గుడి కెళ్ళటంతో మొదలయిన ఆనంద్ నడక సుజాత బెడ్ రూము వరకు సాగిందనే వార్త ఆఫీసులో అంచెలంచెలుగా వ్యాపించింది.

సుజాత నవ్వుకొంది. ఆనంద్ గర్వపడ్డాడు. అవును కదా... హియిజ్ ఎ ట్రూ లవ్వర్.

* * *

హఠాత్తుగా హెడ్ ఆఫీసునుంచి "సుజాతను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు ఆరోజే రిలీవ్ అవ్వాలని" ఆర్డర్స్ వచ్చాయి.

ఆనంద్ నెత్తిన పిడుగు పడినంత పనైంది. సుజాత తనకంటె వయసులో పెద్దయినా తానంటే ప్రాణమిచ్చే సుజాతకు తిరిగి జీవితంలో వసంతం రప్పించాలనుకొన్నాడు. రోజు రోజుకు మనసావాచా దగ్గరయిన తాము జీవితాంతం కలసి వుండాలనే నిర్ణయాన్ని ఆమెకు చెబుదామను కుంటుండగా అంతలో ఈ పిడుగు పాటు. అయినా సరే ఈ రోజు చెప్పెయ్యాలి

తన నిర్ణయం... బహుశా సుజాత తన ఆర్డర్స్ కాన్సిల్ చేయించుకొంటుందో లేక అలా వీలు కాకపోతే రిజైన్ అయినా ఇవ్వమని చెప్పాలి అని అనుకొన్నాడు ఆనంద్.

చార్జ్ లిస్ట్ కొత్త ఆఫీసర్‌కు హ్యాండ్ ఓవర్ చేయటంతోను, సాయంత్రం జరిగే ఫేర్ వెల్ పార్టీ సుజాత బిజీగా వుంది. పార్టీ అవగానే వెంటనే అందరికీ కృతజ్ఞతలు చెప్పేసి కారెక్కి వెళ్ళిపోయింది.

ఆనంద్ నిరుత్తరుడయ్యాడు అదేమిటీ?! కనీసం తనతో పర్సనల్‌గా ఒక్క మాటైనా మాట్లాడలేదు. బహుశా తానెంతో బాధపడుతోందేమో? ఆఫీసులో మాట్లాడటాన్కి కుదరలేదు కదా ఇంటికి వస్తానని ఎదురు చూస్తుండ వచ్చు... అలా ఆలోచిస్తూనే ఆరోజు గడిపాడు ఆనంద్. సుజాత ఇంటికి వెళ్ళబుద్ధి కాలేదు. తనైనా రావొచ్చు గదా!

ఆ ఎదురు చూపులోనే ఆరు నెల్లు గడచిపోయాయి. సుజాత దగ్గర్నించి ఎటువంటి సమాచారం అందలేదు. ఆనంద్ దిగులుతో కృంగిపోతున్నాడు. ఇటు ఇంటి దగ్గర వాళ్ళ గొడవ ఎక్కువయ్యింది పెళ్ళిచేసుకోమని.

కానీ ఎలా చేసుకోగలడు...? తన ఆరాధ్య దేవత తనంటే ప్రాణమిచ్చే సుజాతను కాదను కోగలడా వ ంటరితనం ఆనంద్‌ని పిచ్చెక్కిస్తోంది. తన ప్రేమమయి 'సుజా' జ్ఞాపకాలు వెన్నంటు తున్నాయ్. ఇక నిలవలేక సుజాత దగ్గరకు బయలు దేరాడు.

లంచ్ టైమ్ అవటం వలన ఆఫీసంతా నిశ్శబ్దంగా వుంది. కనీసం ఆఫీస్‌బోయ్ కూడా లేడు. తనకు పరిచితమైన సుజాత కారు బైట వుంది. సడన్‌గా వెళ్ళి సుజాత ఆశ్చర్యానందాల ముంచెయ్యాలనుకొన్నా ఆనంద్ తలుపు నెట్టబోతూ లోపలి నుంచి సుజాత కంఠం బిగ్గరగా వినపడటంతో ఆగిపోయాడు.

"చూడు శేఖర్..ఏదో...మనం కొన్ని రోజులు ఆనందంగా గడిపి నంత మాత్రాన జీవితాంతం కలసి వుండాలను కోవడం నీ భ్రమ, అత్యాశ, నా అంతస్తేమిటి.....?నీ అంతస్తేమిటి? పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు నిన్ననే నీ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్‌తో పాటు ప్రమోషన్ కూడా ఇచ్చాను. అంతటితో తృప్తిపడి హాయిగా వుండు. ఓ.కె. నౌ యు కెన్ గో! ఆ మాటలు పూర్తవక ముందే ఓ యువకుడు ధన్‌మని తలుపు నెట్టు కొని బయటకు రాబోతూ ఆనంద్‌ను తట్టుకొని తూలి పడ బోయాడు.

అతనికి చెయ్యి ఆసరాగా ఇస్తూ భుజంపై అనునయంగా తట్టాడు ఆనంద్.

---

# పోటీ గడువు పొడిగింపు

## ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక

## కార్టూనిస్టులకు శుభవార్త!

# కార్టూన్ కథల పోటీ!!

కార్టూనిస్టుల కోరికపై ఆంధ్ర భూమి సచిత్ర వార పత్రిక కార్టూన్ కథల పోటీని సంక్రాంతికి ఏర్పాటు చేస్తున్నాము. పోటీ గడువును డిసెంబరు 15వరకూ పొడిగించాము. కార్టూనిస్టులు ఉత్సాహంగా పాల్గొని ఈ పోటీని జయప్రదం చెయ్యగోర్తాము.

**మొదటి బహుమతి రు. 500.**

**రెండో బహుమతి రు. 400.**

**మూడో బహుమతి రు. 300.**

**మరో రెండు కన్సొలేషన్ బహుమతులు రు. 200.**

పోటీకి నియమ నిబంధనలు.

* పోటీకి పంపే కార్టూన్ కథలు ఏ విషయం మీదనైనా వుండవచ్చు.
* కార్టూన్ కథలు పది పేజీలకు మించరాదు.
* ఇండియన్ ఇంక్‌తో కార్టూన్ కథలు ఫుల్ పేజీకి వేయాలి. సైజు 18×23 సెం. మీ. వుండాలి.
* కార్టూన్ కథల వెనక అడ్రసు తప్పనిసరిగా వుండాలి.
* పోటీలో ఎంపిక చేసిన (బహుమతిరాని) కార్టూన్ కథలను మామూలుగా ప్రచురించే హక్కు మాకు వుంటుంది.
* పోటీ విషయంపై తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
* కార్టూన్ కథలు— ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్రవార పత్రిక, 36 సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్ — 3 కు పంపాలి.

*** కార్టూన్ కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ డిసెంబరు 15.**